క్లుప్తంగా

యువత ఆదర్శంగా తీసుకోవాలి



శ్రీధర్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

ఇచ్చోడ: గ్రామ యువత శ్రీధర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని కోకస్‌మన్నూర్ మాజీ సర్పంచ్ బత్తుల గంగారాం అన్నారు. కోకస్‌మన్నూర్‌కు గ్రామానికి చెందిన బొంగురాల శ్రీధర్ గ్రూప్–4లో ఉద్యోగం సాధించడంతో బుధవారం ఆయనను శాలువాతో సత్కరించారు. గ్రామస్తులు నరాల శ్రీనివాస్, జాదవ్ తుకారాం, గోపుల వినోద్, బత్తుల సోమన్న, పట్ల గోవర్ధన్, కత్తెర పాక గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బడుగుబలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యం

బజార్‌హత్నూర్: బడుగుబలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా బీఎస్పీ పార్టీ పుట్టిందని బీఎస్పీ బోథ్ నియోజకవర్గం ఇన్‌చార్జి మెస్రం జంగు బాబు అన్నారు. బుధవారం మండలంలోని చింతకర్ర గ్రామంలో బీఎస్పీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి జన్మదినం వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామస్తులకు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కొడప జంగు, దేవిదాస్, లక్ష్మణ్, రమేశ్, మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

వృత్తి రక్షణ కోసం ఉద్యమిద్దాం

నేరడిగొండ: వృత్తి రక్షణ కోసం ఐక్యంగా ఉద్యమిద్దామని మోకుదెబ్బ జాతీయ అధ్యక్షుడు అమరవేణి నర్సాగౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మోకుదెబ్బ బోథ్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ జాతీయ కమిటీ 2025 క్యాలెండర్ ఆవిష్కరించారు.

'నిరుద్యోగ భృతి అమలు చేయాలి'

సిరికొండ: ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగ భృతిని వెంటనే అమలు చేయాలని బీఆర్‌ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ నాయకుడు పెంటన్న మాట్లాడుతూ.. యువతీ, యువకులకు నిరుద్యోగ భృతి అమలు చేస్తాం అన్ని దొంగ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను విస్మరించిందని ఆరోపించారు. కార్యక్రమంలో నాయకులు చందు, లతీఫ్, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

లేగదూడపై కుక్కల దాడి

బోథ్: మండలంలోని ధన్నూర్(బి) గ్రామంలో ఓ లేగదూడపై సోమవారం కుక్కలు దాడి చేశాయి. దీంతో లేగదూడ తీవ్రంగా గాయపడింది. ఇటీవలే కుక్కలు ఓ గొర్రెపై దాడి చేయడంతో గొర్రె మృతిచెందగా, మరుసటి రోజునే లేగదూడపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. కాగా గ్రామంలో కుక్కల బెడదను నివారించాలని గ్రామస్తులు, కాలనీవాసులు కోరుతున్నారు.

బైక్ చోరీ

ఆదిలాబాద్‌టౌన్: గుడిహత్నూర్ మండలంలోని తోషం గ్రామానికి చెందిన యశ్వంత్ మంగళవారం మధ్యాహ్నం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆస్పత్రికి బైక్‌పై వచ్చాడు. పార్కింగ్ స్థలంలో బైక్‌ను నిలిపివేసి లోనికి వెళ్లిన ఆయన బయటకు వచ్చి చూసే సరికి బైక్ కనిపించకుండా పోయింది. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

ఇరువర్గాలపై కేసు

నేరడిగొండ: పాతకక్షలతో జరిగిన గొడవలో ఇరువర్గాల వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు. మండలంలోని కోర్టికల్ గ్రామంలో పాత కక్షలు, భూమి విషయంలో గొడవ జరిగినట్లు పేర్కొన్నారు. కోర్టికల్ గ్రామానికి చెందిన తిత్రే సునీత, బన్సి నానక్ సింగ్‌ల ఫిర్యాదు మేరకు 23 మందిపై కేసు నమోదు చేసినట్లు వివరించారు.

సన్మానం

బోథ్: మండలంలోని సొనాల, ఇచ్చోడ మార్గంలో నడిచే ఆర్టీసీ బస్సు డ్రైవర్ స్వామి, కండక్టర్ రాజేశ్వర్‌లను సొనాల గ్రామస్తులు మంగళవారం శాలువాతో సత్కరించారు. గ్రామానికి సమయానుసారంగా బస్సులు నడుపుతూ సహకరిస్తున్న వారికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో రామగిరి ప్రకాష్, మాజీ సర్పంచ్ సదానందం, రామాయి శంకర్, దామోదర్, కిషన్, శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

బోథ్: మండలంలో ఇటీవల పదవీ విరమణ పొందిన ఉపాధ్యాయులను సొనాల ఉపాధ్యాయ సంక్షేమ సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా సత్కరించారు. ఇటీవల పదవీవిరమణ పొందిన ఇదాపు పోశెట్టి, గాజుల పోతన్న, కృష్ణపెల్లి రాజేశుడులను సన్మానించారు.

సిరికొండ: మండల కేంద్రానికి చెందిన నిరుపేద యువకుడు బొంతల సురేశ్ సింగరేణిలో ఉద్యోగం సాధించినందుకు ఆయనను బీఆర్‌ఎస్ నాయకులు మంగళవారం ఘనంగా సన్మానించారు. నిరుపేద కుటుంబం నుంచి వచ్చి సింగరేణిలో ఉద్యోగం సాధించినందుకు సంతోషంగా ఉందన్నారు.



వడూర్‌లో భోగి వేడుకల్లో గ్రామస్తులు



కనుమ పండుగను జరుపుకుంటున్న ఆదివాసీలు



బహుమతి అందజేస్తున్న గ్రామపెద్దలు

ఘనంగా సంక్రాంతి

జిల్లా వ్యాప్తంగా మూడు రోజుల పాటు సంక్రాంతి వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహిళలు వేసిన రంగవల్లులు ఆకట్టుకున్నాయి. పలు గ్రామాల్లో ముగ్గుల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. చిన్నారులు, యువకులు గాలిపటాలతో సందడి చేశారు.

- ఆకట్టుకున్న ముగ్గులు
- మూడు రోజులు సందడిగా గడిపిన ప్రజలు



న్యాయ నిర్ణేతతో కలిసి ముగ్గులను పరిశీలిస్తున్న జోగు రామన్న

ఆదిలాబాద్‌టౌన్: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఆదిలాబాద్ పట్టణంతో పాటు ఆయా గ్రామాలకు చెందిన మహిళలు, యువతులు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గులు వేశారు. మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న న్యాయ నిర్ణేతగా లెక్చరర్ అనితతో కలిసి ముగ్గులను పరిశీలించారు. గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు.

బోథ్: సొనాల గ్రామంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బొమ్మను వేసి తమ అభిమాన్ని చాటారు. ఆరు గ్యారంటీలను అమలు చేయాలని ముగ్గులు వేశారు. పలు గ్రామాల్లో ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.

బజార్‌హత్నూర్: మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయం ఆవరణలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. కాల్వ దీపిక మొదటి బహుమతి రూ.2500, శిరిష ద్వితీయ బహుమతి రూ.2000 గెలుపొందారు.



పిండి వంటలు చేస్తున్న మహిళలు

నేరడిగొండ: బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆయన కుటుంబ సభ్యులతో స్వగ్రామమైన రాజురలో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. అనంతరం తన వ్యవసాయ క్షేత్రంలో కుటుంబసభ్యులతో పర్యటించారు. సంక్రాంతి పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.

బోథ్: మండలంలోని సుర్దాపూర్ గ్రామంలో ఆదివాసీలు కనుమ పండుగను ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులందరూ పవిత్రమైన మట్టితో గుడి గోపురాన్ని గోవులను, ఎడ్లను తయారు చేసి, జొన్న పిండితో చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. కార్యక్రమంలో సార్మెడి భీంరావ్, మడావి లాలుదేవ్, పంద్రం శంకర్, ఆడెం శ్రీనివాస్, సిడాం లక్ష్మన్, పరశురాం, జైతులు పాల్గొన్నారు.

ఇచ్చోడ: మండల కేంద్రంలోని టీచర్స్‌కాలనీలో ఆరో తరగతికి చెందిన విద్యార్థులు అభినయ, స్వాతిలు తెలంగాణ సంస్కృతి ప్రతిబింబించేలా ముగ్గులు వేశారు. మహిళ ఆహ్వానం పలుకుతున్నట్లు వేసిన ముగ్గు పలువురిని ఆకట్టుకుంది.

తాంసి: మండల కేంద్రంలోని రామాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం గ్రామపెద్దలు ఉత్తమ ముగ్గును ఎంపికచేసి బహుమతులు అందజేశారు. కార్యక్రమం మాజీ సర్పంచ్ కృష్ణ, గ్రామపెద్దలు గోవర్ధన్‌రెడ్డి, కమ్మరి కల్యాణ్, మహేందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికతతో మానసిక ప్రశాంతత



భజన కీర్తనలు ఆలపిస్తున్న ఎమ్మెల్యే

ఆదిలాబాద్: ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత సాధ్యమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే శంకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని అడానేశ్వర్ సేవాశ్రమంలో నిర్వహిస్తున్న 38వ మహాసమాధి దినోత్సవ కార్యక్రమానికి బుధవారం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికతతో ముందుకు సాగాలన్నారు. భారతదేశ సంస్కృతి ఎంతో గొప్పదని ప్రపంచ దేశాలు సైతం కొనియాడుతున్నాయన్నారు. వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే జోగు రామన్న సైతం పాల్గొని అన్నదాన కార్యక్రమంలో భక్తులకు వడ్డించారు. కార్యక్రమంలో నాయకులు ఆకుల ప్రవీణ్, జోగు రవి, మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే అనిల్ జాదవ్

తాంసి: ప్రతిఒక్కరూ ఆధ్యాత్మికత అలవర్చుకోవాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. బుధవారం భీంపూర్ మండలంలోని నిపాని గ్రామంలో కొనసాగుతున్న శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆలయ వ్యవస్థాపకుడు శివదత్తగిరి మహరాజ్, గ్రామపెద్దలు సంతోశ్,సుగుణాకర్ రెడ్డి, గంగాధర్ రెడ్డి ఉన్నారు.

క్రీడలతో స్నేహభావం

నేరడిగొండ: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని బొందిడి గ్రామంలో ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నిమెంట్‌ను బుధవారం ప్రారంభించారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని సూచించారు.

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌ను పీఆర్టీయూ సభ్యులు, టైగర్ గ్రూప్ సభ్యులతో పాటు పలువురు నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఆయన నివాసంలో కలిసి శాలువాతో సత్కరించారు.
- బోథ్ నియోజకవర్గ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన స్వగ్రామమైన రాజుర గ్రామంలోని సంత్ సేవాలాల్ మహరాజ్ అమ్మ జగదాంబ దేవి, బంజారా ఆరాధ్య దైవం బాపు రామారావ్ మహారాజ్ ఆలయాన్ని మంగళవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

సమస్యల పరిష్కారానికి కృషి

నేరడిగొండ: మండలంలోని ప్రతీ గ్రామంలో నెలకొన్న సమస్యలకు పరిష్కారానికి కృషి చేస్తానని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ అన్నారు. మండలంలోని రేంగస్‌వాడి గ్రామంలో బుధవారం పర్యటించారు. గ్రామ సమీపంలో రూ.9.20 లక్షలతో నిర్మించనున్న కల్వర్టు, గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు.

పరామర్శ

గుడిహత్నూర్: మండలంలోని మచ్చాపూర్ గ్రామానికి చెందిన రాథోడ్ సదాశివ్ నాయక్ ఇటీవల మృతి చెందాడు. దీంతో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ బుధవారం మచ్చాపూర్ చేరుకొని ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

పథకాలను పకడ్బందీగా అమలు చేయాలి



మాట్లాడుతున్న ఎంపీడీవో లక్ష్మణ్



మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి మనోహర్‌రావు

ఇచ్చోడ: క్షేత్రస్థాయిలో ప్రభుత్వ పథకాలను పకడ్బందీగా అమలు చేయాలని ఎంపీడీవో లక్ష్మణ్ అన్నారు. బుధవారం మండల పరి షత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలతో నిర్వహించిన అవగాహన సమావేశంలో మాట్లాడారు. రానున్న రోజుల్లో గ్రామాల వారీగా ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు పథకాల లబ్ధిదారుల ఎంపిక ప్రకియ చేసే బాధ్యత తీసుకోవాలన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పొరపాట్లు జరగకుండా చూడాలన్నారు. మండల వ్యవసాయాధికారి జాదవ్‌కైలాస్, ఎంపీవో సత్యానంద్, ఈజీఎస్ ఏపీవో నరేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఇంద్రవెల్లి: సంక్షేమ పథకాల కోసం లబ్ధిదారుల ఎంపికను పకడ్బందీగా నిర్వహించాలని తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, ఎంపీడీవో భాస్కర్‌లు అన్నారు. బుధవరాం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సమావేశ మందిరంలో అధికారులతో సమావేశమయ్యారు. ప్రజాపాలనలో సంక్షేమ పథకాల కోసం దరఖాస్తు చేసిన అర్హులను గుర్తించడంపై అధికారులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఈజీఎస్ ఏపీవో జాదవ్ శ్రీనివాస్, ఎంపీవో జీవన్‌రెడ్డి, వ్యవసాయాధికారి రాథోడ్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

బేల: జాబితా ఆధారంగా ఆయా పరిశీలన బృందాలు క్షేత్రస్థాయిలో కచ్చితమైన సర్వే చేపట్టాలని మండల ప్రత్యేకాధికారి మనోహర్‌రావు అన్నారు. బుధవారం మండల కేంద్రలోని ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. సర్వేలో నిర్లక్ష్యం చేయవద్దని, తప్పిదాలకు అవకాశం ఇవ్వొదన్నారు. సమావేశంలో ఎంపీడీవో మహేందర్‌కుమార్, తహసీల్దార్ కొట్నాక రఘునాథ్‌రావు, ఎంపీవో మహేశ్‌కుమార్, ఏవో సాయితేజరెడ్డి, ఈజీఎస్ ఏపీవో వెంకట రమణ పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కృషి

- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



లబ్ధిదారులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

ఉట్నూర్‌రూరల్: మహిళల ఆర్థికాభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 26 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు. పేద కుటుంబాలకు కల్యాణలక్ష్మి వరంగా మారిందన్నారు. పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఖయ్యుం, లాజర్, చంద్రయ్య, ఎక్బాల్, రాజేశ్, ఇమ్రాన్, జుబేర్ పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ..

సిరికొండ: మండల కేంద్రంలో బుధువారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ఖానాపూర్ నియోజకవర్గంలోని గ్రామాలకు సంబంధించిన 16 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం రైతులకు రైతుభరోసా, భూమి లేని పేదలకు ఇందిరమ్మ ఆత్మీయ పథకం ద్వారా రూ. 12 వేలు, రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకలను అమలు ఈనెల 26లోపు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ తుకారం, ఎంపీడీవో రవీందర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పరామర్శ

ఉట్నూర్‌రూరల్: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు అహ్మద్ అబ్రార్ తండ్రి ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు.

ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తా



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఆడే గజేందర్

నేరడిగొండ: బోథ్ నియోజకవర్గంలోని ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని కాంగ్రెస్ బోథ్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. మంగళవారం మండలంలోని గుత్పాల గ్రామంలో కిడ్నీ సమస్యలతో బాధపడుతున్న కుటుంబాలను పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో నీటి కొరత ఉందని, నీటిలో ఫ్లోరైడ్‌తో బాధపడుతున్నామని ప్రజలు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. త్వరలోనే మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరయ్యే విధంగా కృషి చేస్తానన్నారు. రోగులను ఆదిలాబాద్ రిమ్స్ ఆస్పత్రికి తరలించడం జరుగుతుందన్నారు. అనంతరం హైమాస్ట్ లైట్లతో పాటు సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు ఆడే వసంత్‌రావు, ప్రపుల్‌చందర్ రెడ్డి, బద్దం పోతా రెడ్డి, కుర్మే మహేందర్, హీరాసింగ్, ఏలేటి రాజశేఖర్ రెడ్డి, షేక్ వకీల్, పాల శంకర్, నవీన్, తొడసం శంకర్ పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం



బహుమతులు ప్రదానం చేస్తున్న గ్రామపెద్దలు

ఇంద్రవెల్లి: క్రీడలతో మానసికోల్లాసం కలుగుతుందని వాల్గొండ గ్రామ పటేల్ కినక లచ్చు అన్నారు. ఏకలవ్య ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కబడ్డీ, వాలీబాల్ పోటీలను బుధవారం నిర్వహించారు. ఇందులో గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు ఆత్రం శంకర్, కినక జుగాదిరావ్, మెస్రం సోమేశ్వర్, పెందోర్ దేవ్‌రావ్, కేంద్రే డిగంబార్, పెందోర్ శంకర్ పాల్గొన్నారు.

బోథ్: మండలంలోని పుణ్య నాయక్‌తండాలో వారం రోజుల నుంచి జరుగుతున్న క్రికెట్ పోటీలు ముగిశాయి. విజేతగా కిన్వట్ జట్టు, రన్నరప్‌గా పుణ్య నాయక్‌తండా జట్టు నిలిచింది. మొదటి బహుమతి రూ. 26000లు, రెండో బహుమతి రూ. 18000లను మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ అందజేశారు. అనంతరం ఘన్‌పూర్ గ్రామంలో నిర్వహిస్తున్న కబడ్డీ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందించారు.

క్రికెట్ విజేత బజార్‌హత్నూర్

బజార్‌హత్నూర్: మండలంలోని ధరంపూరి గ్రామంలో వారం రోజులుగా కొనసాగుతున్న క్రికెట్ టోర్నమెంట్ విజేతగా బజార్‌హత్నూర్ జట్టు గెలిచింది. బజార్‌హత్నూర్ జట్టుకు రూ.20 వేలు, ధరంపూరి జట్టుకు రూ.15 వేలు నగదు బహుమతి అందజేశారు. పోరెడ్డి శ్రీనివాస్, యాదవ్‌రావ్, అల్లం విక్రం, సునీల్, అజయ్, నితిన్, దేవిదాస్ పాల్గొన్నారు.

సిరికొండ: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో గత నాలుగు రోజుల నుంచి కొనసాగుతున్న క్రికెట్ పోటీలు బుధవారం ముగిశాయి. సిరికొండ జట్టు విజేతగా, సోన్‌పెల్లి జట్టు రన్నరప్‌గా నిలిచింది. కార్యక్రమంలో నాయకులు పెంటన్న, సూర్యకాంత్, ఎక్బాల్, చందు, ప్రకాశ్, లతీఫ్, మల్లేష్ పాల్గొన్నారు.

ప్రజలు, ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

బోథ్: మండలంలో నూతనంగా ఏర్పడిన ప్రెస్‌క్లబ్ కార్యవర్గ సభ్యులను ఏఐసీసీ తెలంగాణ రాష్ట్ర విచార్ విభాగ్ రాష్ట్ర కన్వీనర్ తుల అరుణ్ కుమార్ మంగళవారం ఘనంగా సత్కరించారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. కార్యక్రమంలో బోథ్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొడ్డు గంగారెడ్డి, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు నరేశ్, రమణ గౌడ్, సంతోష్, లోలపు పోశెట్టి, తుల అజయ్ కుమార్ పాల్గొన్నారు.

పుష్యమాసం పూజలు



పూజలు చేస్తున్న భక్తులు

ఇంద్రవెల్లి: మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయంలో ఆలయ మహరాజ్ చహకటి సూర్యరావ్ ఆధ్వర్యంలో బుధవారం పుష్యమాస పూజలు నిర్వహించారు. ఇంద్రవెల్లి, ఉట్నూర్, గుడిహత్నూర్ మండలాల నుంచి భక్తులు తరలివచ్చారు. నైవేద్యాలు తయారు చేసి ఇంద్రాదేవికి సమర్పించారు. భక్తులు మారుతి, ప్రవీణ్, నాగోరావ్, భీంరావ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

కార్యవర్గం ఎన్నిక

బోథ్: మండలంలోని కనుగుట్ట గ్రామంలో ఎమ్మార్పీఎస్ కార్యవర్గాన్ని కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా లక్ష్మన్న, ఉపాధ్యక్షుడిగా వన్నెల సతీష్, ప్రధాన కార్యదర్శిగా మారుపాక రమేశ్, కార్యదర్శిగా కట్కూరి రాజేందర్, సంయుక్త కార్యదర్శిగా వన్నెల సునీల్, కోశాధికారిగా నల్ల మధూకర్‌లను ఎన్నుకున్నారు.

సన్మానం

ఇంద్రవెల్లి: ఇటీవల ఇంద్రవెల్లి వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మన్‌గా ముఖడే ఉత్తం, వైస్ చైర్మన్‌గా సోయం మారుతితో పాటు డైరెక్టర్‌లను రాష్ట్ర ప్రభుత్వం నియమించగా.. బుధవారం వారిని మండల కాంగ్రెస్ నాయకులు శాలువాలతో సన్మానించారు.

హైమాస్ట్ లైట్లు ఏర్పాటు

బోథ్: మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం దేవుల్ నాయక్‌తండాలో మాజీ ఎంపీపీ తుల శ్రీనివాస్ హైమస్ట్ లైట్లను ప్రారంభించారు. అలాగే నక్కలవాడ, లక్ష్మీపూర్, కొత్తపల్లి, కౌఠ (కె), గుర్రాలతండా, ఫూల్‌సింగ్ నాయక్‌తండా, గుట్టపక్కతండా గ్రామాల్లో హైమస్ లైట్లను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

పరామర్శ

ఇచ్చోడ: ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మహిముద్‌ఖాన్ కుటుంబాన్ని కేంద్ర మాజీ మంత్రి వేణుగోపాలచారి బుధవారం పరామర్శించారు.

రక్తదానం

బోథ్: మండలంలోని సాకెర గ్రామానికి చెందిన విష్ణుయూత్ అధ్యక్షుడు, హిందూ వాహిని సభ్యుడు జాదవ్ పవన్ బుధవారం తన జన్మదినం సందర్భంగా రక్తదానం నిర్వహించారు. భైంసాలో అనాధలకు, వృద్ధులకు అన్నదానం, గోవులకు పశుగ్రాసాన్ని అందించారు.

ఘనంగా పెర్సపేన్ పూజలు



పూజలు చేస్తున్న ఆదివాసీలు



తరలివస్తున్న జుగ్నాక్ వంశీయులు

ఇంద్రవెల్లి మండల కేంద్రంతో పాటు ఆదివాసీ గ్రామాల్లో జంగుబాయి, భీమల్ దేవుడు, పెర్సపేన్ (పెద్ద దేవుడు) పూజలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ప్రజలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పొల్లుగూడ గ్రామంలో జుగ్నాక్ వంశీయులు పెర్సపేన్ (పెద్ద దేవుల) పూజలు చేశారు. అనంతరం గంగా స్నానం కోసం బయలుదేరి వెళ్లారు. గురువారం రాత్రి మహాపూజ నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జుగ్నాక్ వంశీయులు జుగ్నాక్ మహదు, మాదోరావ్, కాశీరాం, మానిక్‌రావ్, సిడాం భుజంగ్ రావ్, కొరెంగా లింగు పటేల్, ఆత్రం శంకర్ పాల్గొన్నారు. – ఇంద్రవెల్లి